క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిక



విశ్రాంత ప్రొఫెసర్ విరూప కొండారెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న నేతలు

అనంతపురం కార్పొరేషన్: ఉరవకొండ నియోజక వర్గానికి చెందిన విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ విరూప కొండారెడ్డి వైఎస్సార్ సీపీలో చేరారు. గురువారం అనంతపురం పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. వైఎస్సార్ సీపీ అనంతపురం పార్లమెంటు సమన్వయకర్త, ఎమ్మెల్యే శంకరనారాయణ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య సమక్షంలో ఆయన చేరారు.

స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర అగ్నిమాపక డైరెక్టర్ మురళీమోహన్, సిబ్బంది

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని నూతనంగా ఫైర్ స్టేషన్‌ను నిర్మించేందుకు రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ మురళీమోహన్ స్థలాన్ని గురువారం పరిశీలించారు. గరుడాపురం సమీపంలో కేటాయించిన 60 సెంట్ల స్థలాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు. నూతనంగా ఫైర్‌స్టేషన్‌ను నిర్మించేందుకు రూ 1.50 కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణదుర్గం స్టేషన్ ఆఫీసర్ వసంత్ నాయక్, పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లలో పురోగతి

రాయదుర్గంటౌన్: ఆస్తి పన్ను వసూళ్లలో రాయదుర్గం మున్సిపాలిటీ పురోగతి సాధించింది. వార్డుల్లోనే పన్ను వసూలుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో లక్ష్యానికి చేరువయ్యారు. గురువారం నాటికి రాయదుర్గం మున్సిపాలిటీలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు సంబంధించి రూ.3.52 కోట్లు ఉండగా, రూ.2.22 కోట్లు వసూలయ్యింది. ఆస్తి పన్ను వసూళ్లలో రాయదుర్గం మున్సిపాలిటీ మొదటి స్థానంలో, గుత్తి మున్సిపాలిటీ రెండో స్థానం, ఉండగా తాడిపత్రి మూడో స్థానంలో కొనసాగుతోంది. పన్ను వసూలుకు కమిషనర్ కిశోర్, ఆర్‌ఐ మహబూబ్‌బాషా, బిల్ కలెక్టర్లు జాకీర్, వెంకటేశులు ఆధ్వర్యంలో దృష్టి సారించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి, ఖాళీ స్థలాల పన్నులపై వడ్డీ రాయితీ ప్రకటించింది. ఈ నెల 31లోపు పన్ను చెల్లిస్తే వడ్డీ పూర్తిగా మాఫీ చేస్తారు.


జగనన్నే మళ్లీ సీఎం కావాలి



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

బొమ్మనహాళ్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం హరేసముద్రం, దేవగిరిలో వారు పర్యటించారు. గడప గడపకూ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, చేసిన మంచిని వివరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, , సర్పంచ్ తిప్పేస్వామి, ఎంపీటీసీ హనుమేష్, నాయకులు ఈశ్వరరెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, లోకేష్, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ బసప్ప, ఆంజనేయులు, వెంకటే శులు, జయరామ్‌రెడ్డి, రాముడు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ రంగయ్య

కళ్యాణదుర్గం: మండలంలోని హులికల్లుకు చెందిన టీడీపీ నాయకులు మండలపల్లి నాగరాజు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. గురువారం ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతరరెడ్డి, మల్లి, సూరి పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం

బొమ్మనహాళ్: గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్న పిల్లలు పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి అన్నారు. గురువారం పోషణ పఖ్వాడ–2024 పక్షోత్సవాల్లో భాగంగా సింగానహళ్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ విజయభారతి, ఉమాదేవి, సిబ్బంది గౌతమి, రమణ, ఈశ్వరమ్మ, శకుంతల, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించండి

- చేయూత సభలో ఎంపీ రంగయ్య



చేయూత చెక్కు మహిళలకు అందిస్తున్న సమన్వయకర్త రంగయ్య



కార్యక్రమానికి హాజరైన మహిళా సంఘాల సభ్యులు

కుందుర్పి: త్వరలో ఎన్నికలు జరగనున్నాయని, ఫ్యాన్ గుర్తుకు ఒకటి ఎమ్మెల్యే, మరొకటి ఎంపీ స్థానాలకు బటన్ నొక్కి, వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సమన్వయకర్త తలారి రంగయ్య మహిళలను అభ్యర్థించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. మహిళలకు రూ.6.84 కోట్ల చెక్కును అందించారు. ఎంపీ మాట్లాడుతూ టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేస్తే రాష్ట్రం అంధకారం తప్పా అభివృద్ధి, సంక్షేమ పథకాలు మాయమవుతాయన్నారు. జగనన్న ప్రభుత్వం నియోజకవర్గానికి రూ.4147కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేశారన్నారు. తాను ఎంపీగా కేవలం కళ్యాణదుర్గానికే రూ.350 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. చేయూత కింద కుందుర్పి మండలానికే నాలుగేళ్లలో రూ.25.34 కోట్లు అందించినట్లు తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా 60 గ్రామాల్లో బోరుబావులు తవ్వించగా, అన్ని గ్రామాల్లో సమృద్ధిగా నీరు పడినట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద కదరంపల్లి, కుందుర్పి గ్రామాలకు చెందిన శ్రీరాములు, నరసింహులు, చంద్రకళ తదితరులకు రూ.2 లక్షల చెక్కులు ఎంపీ అందజేశారు.రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, అజయ్ బాబు, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, సచివాలయ కన్వీనర్ రాము సర్పంచులు మారుతేశ్వరి, హనుమంతరాయుడు, అతావుల్లా, జగన్, ప్రభాకర్, బొమ్మయ్య ఎంపీటీసీలు గంగమ్మ, అంజినరెడ్డి, ఈరన్న, కెంచమ్మ నాయకులు నాగరాజు, రామూర్తి, మంజునాథ్,మల్లి, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాలు ప్రారంభం

కుందుర్పి: మండలంలోని కుందుర్పి, జంబుగుంపల పంచాయతీల్లో ఇటీవల ప్రభుత్వం నిర్మించిన నూతన భవనాలను ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య గురువారం ప్రారంభించారు. కుందుర్పిలో నూతన గ్రామ సచివాలయం, జంబుగుంపల్లో ఆర్‌బీకే, హెల్త్ సెంటర్లను స్థానిక ప్రజాప్రదినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ నాగరాజు, సర్పంచులు రామూర్తి, గంగాధర, ఏఓ మహేష్, వైద్యాధికారిణి అనూషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

శెట్టూరు: తిప్పనపల్లిలో మృతుల కుటుంబాలకు ఎంపీ తలారి రంగయ్య ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఆశాకార్యకర్త శాంతమ్మ, గొల్ల ఈరన్న కుటుంబాలకు రూ.10వేలు చొప్పున అందించారు. జెడ్పీటీసీ మంజునాథ, మండల ఇన్‌చార్జ్ శివారెడ్డి, మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ మండల కన్వీనర్ తిమ్మరాజు, సర్పంచులు గంగన్న, పాలయ్య, వెంకటేశులు, నాగరాజు, ఎంపీటీసీలు ప్రకాష్, మల్లేష్, నాయకులు బాబు, రంగ నాథ, సిద్ధలింగప్ప, రామాంజనేయులు పాల్గొ న్నారు.

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

బ్రహ్మసముద్రం : రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎంపీ రంగయ్య అన్నారు. గురువారం కన్నేపల్లి వద్దనున్న వేదవతి హగరీ నదిపై కన్నేపల్లి – భూపసముద్రం వరకు రూ. 30 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డు బ్రిడ్జి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం మండలంలోని తీటకల్లులో రూ. 5 లక్షలు ఎంపీ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు బోయ తిప్పేస్వామి, పేరం స్వర్ణలత , జెడ్పీటీసీ ప్రభావతి , ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్ కుమార్, మండల కన్వీనర్ బసవరాజు, వైఎస్ ఎంపీపీలు సునందమ్మ, వెంకటేష్‌నాయక్ , సర్పంచ్‌లు గంగమ్మ , కవితమ్మ, రామ్మోహన్, నాయకులు గంగాధరప్ప , ఆంజనేయులు, పాలబండ్ల చంద్రశేకర్ రెడ్డి, జిన్నామల్లి , హనుమంతరెడ్డి, అంజి , శంకరప్ప , ఆదినారాయణ, బాధపల్లప్ప , రామకృష్ణ , మల్లేష్ పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఎంపీ రంగయ్య విరాళం అందించారు. గురువారం మండల ఇన్‌చార్జ్ శివారెడ్డి, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, కన్వీనర్ శివన్న యాదవ్, జేసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు ఆలయ కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళం అందించారు. సర్పంచులు గంగన్న, పాలయ్య, నాగరాజు, వెంకటేశులు, ఎంపీటీసీ బీటీ ప్రకాష్, నాయకులు ముత్యాలు, రామకృష్ణ, దొడ్డయ్య, మల్లికార్జున, సిద్ధలింగప్ప, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యం



చేయూత మెగా చెక్కు అందిస్తున్న ఎంపీ రంగయ్య

కళ్యాణదుర్గం: మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య అన్నారు.గురువారం స్థానిక మార్కెట్ యార్డులో వైఎస్సార్ చేయూత కార్యక్రమం జరిగింది. అనంతరం వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాలమాన్, మున్సిపల్ కమిషనర్ నరసారెడ్డి, ఎంపీపీ మారుతమ్మ, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మెప్మా అధ్యక్షురాలు హేమ, ఏపీఎం రామ్మూర్తి, ఏసీ రాధారాణి, కౌన్సిలర్ మహాలక్ష్మి, అర్చన, నాయకులు దొణస్వామి, సుధీర్, తిరుమల వెంకటేశులు, బిక్కి నాగలక్ష్మి, శ్రీకాంత్‌రెడ్డి, అంజి, మల్లి, స్వర్ణలత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబయ్య ఆశయాలు కొనసాగిద్దాం



ఓబయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం: స్వాతంత్ర్య సమరయోధుడు ఇండియా ఓబయ్య ఆశయాలను కొనసాగిద్దామని ఎంపీ తలారి రంగయ్య అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక టీ సర్కిల్ (ఓబయ్య సర్కిల్)లో ఓబయ్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం ఓబయ్య కుమారుడు సుధీర్, కోడలు కౌన్సిలర్ సుధీప్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, నాయకులు రఘునాథ్‌రెడ్డి, దొణస్వామి, తిరుమల వెంకటేశులు, బిక్కిహరి, జోసెఫ్ కిశోర్, షేక్షావలి, సత్యనారాయణశాస్త్రి, హరి, రాము, సూరి, రాజు, నల్లప్ప, మల్లిలతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

ఉరవకొండ: స్థానిక క్లాక్‌టవర్ వద్ద వైఎస్సార్ విగ్రహం సమీపంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్టకు గురువారం భూమి పూజ చేశారు. కూడేరు సింగిల్ విండో అధ్యక్షుడు కొర్రకోడు గంగాధర్, బూదగవి భీమేష్ బాబు, మూస్టూరు లాలుస్వామి, కొకుంట్ల కుళ్లాయప్ప భూమి పూజ చేశారు. సంఘం నాయకులు ధనంజయ, నాగరాజు, రామాంజిని, లక్ష్మీనారాయణ, వేణు, రామాంజనేయులు, హంపయ్యలు పాల్గొన్నారు.

సీసీ రోడు నిర్మాణానికి భూమి పూజ

విడపనకల్లు: పాల్తూరులో బీసీకాలనీ, దాసరి కాలనీ, సుంకలా పార్వతిదేవి ఆలయం వద్ద నూతనంగా సీసీ రోడ్లు నిర్మాణానికి సర్పంచు బీవ్లారాణి ఆధ్వర్యంలో గురువారం భూమి పూజ చేశారు. ఎంపీటీసీలు దాసరి వెంకటేశులు, పాటిల్ శివగౌడు, నాయకులు షణ్ముఖగౌడు, నల్లసుంకన్న, రాముడు, గోవిందు, పెద్ద ఎర్రిస్వామి, గారయ్యగారి ఓబుశేసు, విద్యా కమిటీ చైర్మన్ సుంకిరెడ్డి, రాజశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ప్రలోభాలతో ఎవరూ మోసపోవద్దు



కూడేరులో మెగా చెక్కు అందిస్తున్న విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ, నాయకులు



కూడేరులో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కూడేరు: టీడీపీ నేతల దౌర్జన్యాలు, ప్రలోభాలు..మాయ మాటలకు మోసపోవద్దని అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర నారాయణ, ఉరవకొండ సమన్వయకర్త విశ్వేశ్వర రెడ్డి , వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మహిళలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ నారాయణ రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్ చేయూత మెగా చెక్కు అందించారు. ముందుగా సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకొచ్చాక మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి చంద్రబాబు మాఫీ చేయకుండా నిలువునా మోసం చేస్తే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో మాఫీ చేసి మహిళలకు అండగా నిలిచాడన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి లక్షాధికారులను చేసి వారిలో ఆత్మగౌరవాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంచారన్నారు. నాల్గో విడత వైఎస్సార్ చేయూతలో మండలంలో 2,243 మంది మహిళలకు రూ.4.206 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. టీడీపీ అధికారంలోకొస్తే ఇలా సంక్షేమ పథకాలు, అభవృద్ధి ఉండదని , టీడీపీ నేతలు దోచుకోవడమే ఉంటుందన్నారు. టీడీపీ పాలన , వైఎస్సార్ సీపీ పాలన మధ్య తేడాను మీరే గమనించాలని సూచించారు. పయ్యావుల కేశవ్ మహిళలను కించపరిచే విధంగా రూ.70, రూ.80 విలువ చేసే చీరలు పంపిణీ చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించి హైదరాబాద్‌లో మకాం మార్చే పయ్యావులు ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. మహిళలంతా మరోసారి జగనన్నను ఆశీర్వదించి, అధికారమివ్వాలని కోరారు. అనంతరం మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, ఎంపీపీ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్విని, వైస్ ఎంపీపీ దేవా, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ ఎంకే బాషా, ఏపీఎం రాజశేఖర్, మహిళా విజేత సమాఖ్య మండల అధ్యక్షురాలు వసంత, అగ్రి అడ్వైజరీ మండల చైర్ పర్సన్ నిర్మలమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర,నేతలు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం వైఎస్ జగన్

కూడేరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు జగనన్న కాలనీల్లో రూ.లక్షల విలువజేసే ఇంటి స్థలాలు ఉచితంగా కేటాయించి, పేదల పెన్నిధిగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గురువారం కూడేరులోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ నారాయణ రెడ్డి అధ్యక్షతన జగనన్న కాలనీల్లోని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కూడేరులోని సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద సర్వే నంబర్ 535లో సుమారు 5 ఎకరాల్లో లేఅవుట్ ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు కేయించి ఇళ్లు నిర్మించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన మహిళలంతా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మద్దతుగా నిలిచి మళ్లీ ఒకసారి అధికారాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్విని, డీటీ విశ్వనాథ్, ఎంపీడీఓ ఎంకే బాషా, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దేవేంద్ర, అగ్రి అడ్వైజరీ చైర్ పర్సన్ నిర్మలమ్మ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

కూడేరు: మండలంలోని బాధితులకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు గురువారం అందించారు. పి.నారాయణపురానికి చెందిన నడిపిరెడ్డికి రూ.1.40 లక్షలు, కమ్మూరుకు చెందిన శ్రీనివాసులుకు రూ.20 వేలు, పి.నాగిరెడ్డిపల్లికి చెందిన సువర్ణమ్మకు రూ.80 వేలతోపాటు మరికొందరికి అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ చేయూత సభ

వజ్రకరూరు: మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు వైఎస్సార్ చేయూత సంబరాల సభ ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి తెలిపారు.

మనమంతా జగనన్న వెంట నడుద్దాం



ముప్పాలకుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట మనమంతా నడుద్దామని వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు చందన శివాజీ అన్నారు. గురువారం మండలంలోని ముప్పలకుంట, గొంచిరెడ్డిపల్లి, పిల్లలపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహదేవమ్మ , రవికుమార్ , జానీ , ఏసేపు, ఆనంద్, రాజు, దాదు, చెన్నమల్ల, తిప్పారెడ్డి, తిమ్మరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సర్మాస్ హుసేనీ దర్గాలో ఫాతెహాలు

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మాస్ హుసేనీ స్వామి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. గురువారం స్వామివారం కావడంతో భక్తులు స్వామి దర్శనార్థం ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి తరలివచ్చారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మృతి

కంబదూరు: మండలంలోని పాళ్లూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చిన్న హనుమంతప్ప (99) అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం హనుమంతప్ప మృతదేహానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మండల కన్వీనర్ బాలరాజు యాదవ్, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, వైస్ ఎంపీపీలు బీమేష్, తిమ్మరెడ్డి, నాయకులు తిమ్మరాయుడు, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ తదితరులు నివాళులర్పించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

కళ్యాణదుర్గం రూరల్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ లక్ష్మీప్రసన్న, ఎంపీడీఓ సాలమాన్ తెలియజేశారు. మండలంలోని చాపిరి గ్రామంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ ఈనెల 9 నుంచి 23 వరకు పౌష్టికాహార పక్షోత్సవాలు ప్రతి సెంటర్‌లోనూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాపిరి సర్పంచ్ హనుమంతు, డాక్టర్ విజేంద్ర, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

కూడేరు: మండలంలోని పి.నారాయణపురంలో గురువారం నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎంపీపీ నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రూ.15 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హనుమంత రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు మాధవ రెడ్డి, గోవింద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, మంజునాథ్ రెడ్డి,తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో ఆవుదూడ మృతి

కూడేరు: మండలంలోని కలగళ్లలో ఎరుకుల షేకప్ప అనే రైతు పొలంలో గురువారం వేకువజామున చిరుత దాడిలో ఆవుదూడ మృతి చెందింది.

గవిమఠ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఉరవకొండ: ఉరవకొండ గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

విద్యుత్ కేబుల్ అపహరణ

గుమ్మఘట్ట: కేపీదొడ్డి సమీపంలోని వ్యవసాయ విద్యుత్ మోటార్ల కేబుల్, పంచాయతీ విద్యుత్ కేబుల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు సర్పంచు రమేష్, బాధిత రైతులు కరియప్పగారి మూర్తి, నాగరాజు గురువారం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కంబదూరు: మండల కేంద్రంలోని చెరువుకట్ట వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు..నూతిమడుగుకు చెందిన గఫూర్ ఆటోలో కంబదూరు నుంచి కళ్యాణదుర్గానికి ప్రయాణికులను తీసుకెళ్తుండగా, కంబదూరు చెరువుకట్ట వద్ద జరిగిన ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న గఫూర్, మారెక్క, రఫీ, గంగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో కళ్యాణదుర్గం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కంబదూరుకు ఎంపీ రాక

కంబదూరు: ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య శుక్రవారం కంబదూరుకు రానున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరగనున్న వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో ఆయన పాల్గొంటారన్నారు.

నేడు ఎంపీ పర్యటన

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని బసవేశ్వర విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో ఎంపీ రంగయ్య శుక్రవారం పాల్గొననున్నారు. మున్సిపల్ కాంప్లెక్స్ భవన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

కమ్మూరుకు ఆర్టీసీ బస్సు ప్రారంభం

కూడేరు: మండలంలోని కమ్మూరుకు కూడేరు నుంచి అరవకూరు మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసును సర్పంచ్ చిన్నా రంగారెడ్డి తదితరులు గురువారం ప్రారంభించారు. సర్పంచు మాట్లాడుతూ 20 ఏళ్లుగా తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసు నడవక విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి , ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల దృష్టికి సమస్య తీసుకెళ్లగా, వారు స్పందించారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి



కూడేరులో మానవహారం ఏర్పాటు చేసిన విద్యార్థులు, అధికారులు

కూడేరు: ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఓటరు బాధ్యత అని ఎస్‌వీఈఈపీ నోడల్ ఆఫీసర్ రామ్మోహన్ పేర్కొన్నారు. గురువారం కూడేరులో ఓటు వినియోగంపై అధికారులు హైస్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తర్వాత బస్టాండ్‌లో ప్రధాన రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు. ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, ఆర్‌ఐ ప్రసన్న కుమార్, హైస్కూల్ హెచ్‌ఎం శ్రీదేవి, పీడీ అక్కులప్ప, కార్యదర్శులు, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న మేలు మరవొద్దు



టి.వీరాపురం గ్రామంలో ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి



రాయదుర్గం: గొడిశెలపల్లిలో సచివాయం ప్రారంభిస్తున్న మెట్టు

- సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి 128 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాల నగదును లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. గురువారం టి.వీరాపురంలోని స్థానిక సచివాలయంలో ఆయన జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. వీరాపురం సచివాలయ పరిధిలో మొత్తం 98 ఇంటి పట్టాలు మంజూరయ్యాయి. ఇందులో 93 పట్టాలను రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి తో కలిసి ఆయన పంపిణీ చేశారు. సర్పంచ్ ఓబుళమ్మ, ఎంపీటీసీ రాజమ్మ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 14 ఏళ్ల సీఎంగా ఉన్నానని చెప్పుకునే చంద్రబాబు పాలనలో ఒక్క పథకం కూడా చెప్పుకోదగినది లేదన్నారు. పైగా అబద్ధపు హామీలతో ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. ఈసారి గెలిపిస్తే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తానని, మరోసారి ప్రజలను వంచించే యత్నం చేస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి, జగనన్న రుణం తీర్చుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, మురడి పద్మనాభరెడ్డి , మురళీమోహన్ రెడ్డి , రాయంపల్లి నగేష్ , నాయకులు మహేష్, ఆంజనేయులు, సుధాకర్, వెంకటరామిరెడ్డి, కూర్మారెడ్డి, పాటిల్ రఘునాథ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గొర్ల రామాంజనేయులు, డాక్టర్ గంగాధర, చిత్రయ్య , వీఆర్ఓ సుందర్ రాజు, పంచాయితీ కార్యదర్శి యల్లక్క పాల్గొన్నారు.

జగనన్నతోనే గ్రామస్వరాజ్యం

రాయదుర్గం రూరల్: జగనన్నతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మల్లాపురం, నాగిరెడ్డిపల్లి, వేపరాల, డి. కొండాపురంలో గ్రామ సచివాలయాలు, పల్లేపల్లి లో ఆర్‌బీకేలను రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ విద్యావతి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భోజరాజు నాయక్‌తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ అల్లాబకాష్ , ఏఓ మహేంద్ర, ఆయా గ్రామ సర్పంచ్ లు వెంకటమ్మ, రాధ, గంగమ్మ, భారతి, నసీమా బేగం, సుధాకర్, ఎంపీటీసీలు శ్యామల, రాజు, మదీనా, శివప్ప, మాజీ ఎంపీపీ నాగరాజరెడ్డి, రేకులకుంట శివారెడ్డి, మురడి పద్మనాభరెడ్డి, మురళీమోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రహంతుల్లా, అంజిరెడ్డి, నగేష్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి, ధర్మారెడ్డి, శివారెడ్డి, మహీధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మెచ్చిరి చంద్ర, జుంజురాంపల్లి రుద్రముని, రామన్న యాదవ్, వేపరాల నాగేంద్ర, నాగిరెడ్డిపల్లి ముక్కణ్ణ, కెంచానపల్లి బుజ్జి, రాఘవేంద్ర రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, రాయంపల్లి నగేష్ , పంచాయతీ కార్యదర్శులు హేమంత్ రాజు, కొల్లప్ప, భీమేష్ , శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం

రాయదుర్గం (డీహీరేహాళ్): డీహీరేహాళ్ మండలంలోని కల్యం, గొడిశెలపల్లిలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా, హెల్త్ క్లినిక్‌లను సర్పంచులు రాళ్ల రామలక్ష్మమ్మ, నాగరాజుతో కలిసి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మురడి ఆలయ మాజీ ధర్మకర్త పద్మనాభరెడ్డి, సర్పంచులు సుదర్శన రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున, హనుమతరెడ్డి, ఎంపీటీ కల్యం సురేష్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, నాయకులు సురేష్‌యాదవ్, తొండె వెంకటేశులు, ఎస్ వన్నూరప్ప, గంగన్న, చిత్రయ్య, జయరామ్, వైస్ సర్పంచ్ ఎర్రిస్వామి, నారాయణ, లోకేష్, వన్నూర్ స్వామి, వెంకటరెడ్డి, బొమ్మన్న, అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సచివాలయాల్లో సత్వర సేవలు

గుమ్మఘట్ట: సచివాలయాల్లో సత్వర సేవలు అందుతున్నట్లు సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని భూపసముద్రం, పూలకుంట,గుమ్మఘట్ట, సిరిగెదొడ్డి గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్ సెంటర్లను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎంపీడీఓ గౌరిదేవి,ఈఓఆర్డీ సురేష్‌బాబు, పీఆర్‌డీఈ రాంమోహన్‌రెడ్డి, సర్పంచులు అనిల్‌కుమార్,రమేష్,రాజేష్ ఎంపీటీసీ గోవింద, మండల కన్వీనర్ కాంతారెడ్డి,కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి ,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ సుంకం వసూలు వేలం

కణేకల్లు: మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మార్కెట్ సుంకం వసూలు వేలం గురువారం సజావుగా సాగింది. ఈఓఆర్డీ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గూడెన్న, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ వేలం పాట నిర్వహించారు. ఖాసీం అనే వ్యక్తి రూ.4,20,600కు సుంకం వసూలు హక్కులు దక్కించుకున్నారు.